# బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్ ద్వారానే అభివృద్ధి సాధ్యం
- తాడూరు ప్రచారంలో మాజీ మంత్రి నాగం



తాడూరులో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి, చిత్రంలో నాగం

తాడూరు, నవంబర్ 26 : నియోజకవర్గంతో పాటు మండలాల్లో చేసిన అభివృద్ధి పనులను చూసే రైతులు మళ్లీ బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తారని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చర్లఇటిక్యాల, చర్లతిరుమలాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డితో కలిసి ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల అభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని, ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎం అవుతారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్, రైతుబంధు, రుణమాఫీతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ..బీఆర్‌ఎస్ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రైతులను ఆదుకునేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు పథకం పెట్టి రైతులను ఆదుకున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు యార రమేశ్, ఎంపీపీ శ్రీదేవి, సర్పంచ్‌లు నరేందర్, బాదం శ్రీదేవి, ఎంపీటీసీ సుశీల తదితరులు ఉన్నారు.

### జిల్లా కేంద్రంలో ప్రచారం..

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 26 : జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలో అన్ని వార్డుల్లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని బీఆర్‌ఎస్ నాయకులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. మహిళలు బతుకమ్మ, బొడ్డెమ్మలు కొడుతూ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చెందాలంటే పార్టీ అధికారంలోకి రావాలని వారు పేర్కొన్నారు. ప్రజలకు చేయూతనిచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. చేసిన అభివృద్ధే మళ్లీ మర్రిని ఎమ్మెల్యేగా గెలిపిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్, వైస్‌చైర్మన్ బాబురావుతో పాటు ఆయా వార్డులకు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ ముమ్మర ప్రచారం

బిజినేపల్లి, నవంబర్ 26 : మండలంలోని పలు గ్రామాలు, తండాల్లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. పేదల కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. గత తొమ్మిదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తెలంగాణలో మళ్లీ కష్టాలు మొదలవుతాయని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేశారన్నారు. కాబట్టి మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి మర్రిజనార్దన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



నాగర్‌కర్నూల్‌లో బొడ్డెమ్మలు కొడుతున్న మహిళలు



బిజినేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



తాడూరులో ఇంటింటా ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు



తిమ్మాజిపేటలో ర్యాలీలో పాల్గొన్న మహిళలు



తెలకపల్లిలో బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

### తాడూరులో..

తాడూరు, నవంబర్ 26 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు యార రమేశ్, సర్పంచ్ అనుపటి యాదమ్మ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గడప గడపకూ తిరుగుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని మేడిపూర్ గ్రామంలో విండో ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని చేశారు.

### మహిళల ఆధ్వర్యంలో ర్యాలీ

తిమ్మాజిపేట, నవంబర్ 26 : మండల కేంద్రంలో ఆదివారం బీఆర్‌ఎస్‌కు మద్దతుగా మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో వీధులగుండా తిరుగుతూ కారుగుర్తుకు ఓటు వేయాలని, కేసీఆర్‌కు మద్దతు ఇవ్వాలని, మూడోసారి ఎమ్మెల్యేగా మర్రిని గెలిపించాలని నినాదాలు చేశారు. గులాబీ కండువాలు, టోపీలతో వందలాది మంది మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పదేండ్లుగా సంక్షేమం అభివృద్ధితో రాష్ట్రంలో ప్రతిగడపకూ సంక్షేమ ఫలాలు అందించారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, పాల్గొన్నారు.

### దూకుడు పెంచిన బీఆర్‌ఎస్

తెలకపల్లి, నవంబర్ 26 : మండలంలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు వ ందలాది మందితో కలిసి భారీ ర్యాలీ ని ర్వహించారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మ్యానిఫెస్టోలో ఉన్న వివరాలను తెలియజేశారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ కొనసాగింది. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ప్రచారంలో జోరు పెంచారు. గ్రామాల్లో ర్యాలీలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు.

## జిల్లాలో 3,530 పోస్టల్ బ్యాలెట్ వినియోగం

నాగర్‌కర్నూల్, నవంబర్ 26 : 80 ఏండ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు ఆయా నియోజకవర్గాల్లో పోస్టల్‌బ్యాలెట్ వినియోగంలో భాగంగా ఆదివారం వరకు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 14 మంది వృద్ధులు, 19 మంది దివ్యాంగులు, అత్యవసర సేవలకు చెందిన 12 మంది, అచ్చంపేటలో 71 మంది వృద్ధులు, 51 మంది దివ్యాంగులు, అత్యవసర సేవలకు చెందిన 18 కొల్లాపూర్‌లో 26 మంది వృద్ధులు, 36 మంది దివ్యాంగులు అత్యవసర సేవలకు చెందిన 62 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని ఆదివారం కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 300 మంది హోమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకోగా ఆదివారం వరకు మొత్తం 247 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును ఆదివారం వరకు నాగర్‌కర్నూల్ పరిధిలో 836 మంది, అచ్చంపేట పరిధిలో 1162 మంది కొల్లాపూర్ పరిధిలో 560 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు వినియోగించుకున్నారు. జిల్లాలోని ఎన్నికల సిబ్బంది 725 మంది ఉద్యోగస్తులు తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. హోం ఓటింగ్ ప్రక్రియ నేటితో ముగిసిందని, ఎన్నికల సిబ్బందికి 28వ తేదీ వరకు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు.

## న్యాయవాదికి న్యాయశ్రీ అవార్డు



అవార్డును అందుకుంటున్న పాండు

నాగర్‌కర్నూల్, నవంబర్ 26 : జిల్లాలోని పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది డీఎల్ పాండుకు న్యాయశ్రీ అవార్డు లభించింది. మథర్ ఫౌండేషన్, మెగాసిటీ నవకళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి హైదరాబాద్‌లో నిర్వహించిన న్యాయశ్రీ అవార్డును అందజేశారు. ఈ మేరకు అవార్డు గ్రహీత పాండుకు జస్టిస్ సూరేపల్లినంద చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకోవడంపై జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తూడుకుర్తి విద్యార్థి ఆత్మహత్య

నాగర్‌కర్నూల్, నవంబర్ 26 : మండలంలోని తూడుకుర్తి గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్(19) విద్యార్థి నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్‌ఐటీలో ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు తూడుకుర్తికి చెందిన మరాఠి ప్రవీణ్‌కుమార్ బాసర ట్రిపుల్ ఐటీలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. నాలుగు నెలల క్రితం తల్లి పద్మమ్మ గుండెపోటుతో మృతి చెందగా తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలిపారు. తల్లి చనిపోయినప్పటి నుంచి ప్రవీణ్ హాస్టల్‌లో భోజనం సైతం సక్రమంగా చేయడం లేదని తెలిసిందని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో అనారోగ్యానికి గురై తండ్రి చంద్రయ్య వైద్యం చేయించి కళాశాలలో వదిలిపెట్టి వచ్చాడు. కళాశాలకు సెలవు ఉండడంతో బయటకు వెళ్లేందుకు ఔటింగ్ పాస్ తీసుకున్న ప్రవీణ్ అదేరోజు తాను ఉంటున్న అంతస్తుపై గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఆదివారం గమనించిన కళాశాల సిబ్బంది కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా, మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

PLOT FOR SALE

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.

NT-314453

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt

Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794